
జహీరాబాద్ సభలో యువకుల కేరింతలు


పటాన్‌చెరు సభలో 'గులాబీ జెండాలే రామక్క' పాటకు స్టెప్పులేస్తున్న మహిళా ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు


పటాన్‌చెరు సభలో విజిల్ వేస్తున్న యువనేత


జహీరాబాద్‌లో సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఫోన్‌లో చిత్రీకరణ

# జనంజనం.. ప్రభంజనం

- జహీరాబాద్, పటాన్‌చెరులో
- సీఎం కేసీఆర్ బహిరంగ సభలు సక్సెస్
- గులాబీమయంగా మారిన ప్రాంగణాలు
- ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేయాలని
- పిలుపునిచ్చిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యేలు

జహీరాబాద్, పటాన్‌చెరులో గురువారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వద సభలు సక్సెస్ కావడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ వచ్చింది. సభకు జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరాబాద్ మండలం, పట్టణంతోపాటు మొగుడంపల్లి, న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్ మండలాల నుంచి ప్రజలు తరలివచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించండి.. మీ సమస్యలు మంత్రి హరీశ్‌రావుతోపాటు నేనూ పరిష్కరిస్తామని సీఎం కేసీఆర్ అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు కాళేశ్వరం నీటిని అందిస్తామని ప్రకటించడంతో ప్రజలు సంతోషంగా వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇస్తామన్నారు. వికారాబాద్‌లో చల్లని రూపాయి.. జహీరాబాద్‌లో చెల్లుతుందా? అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. ప్రజా నాయకుడు మహిపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడలో నిర్వహించిన ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. **- జహీరాబాద్/ పటాన్‌చెరు, నవంబర్ 23**


పటాన్‌చెరులో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఫ్లెక్సీ ప్రదర్శన


జహీరాబాద్‌లో కుర్చీలు ఎక్కి ప్రసంగాన్ని వింటున్న మహిళలు


పటాన్‌చెరు సభలో ఫ్లెక్సీలు ప్రదర్శిస్తున్న మహిళలు


జహీరాబాద్‌సభలో బీఆర్ఎస్ జెండాతో రైతు


పటాన్‌చెరులో యువ నాయకుడి విజయ సంకేతం


జహీరాబాద్ సభలో కళాకారుల ఆటపాట..


జహీరాబాద్‌సభలో గిరిజన మహిళలు సంతోషం


జహీరాబాద్ సభకు వస్తున్న దివ్యాంగుడు

## ఓటు హక్కుపై అవగాహన

న్యాల్‌కల్, నవంబర్ 23 : ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాని తహసీల్దార్ రాజిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మిర్జాపూర్(బీ) గ్రామంలో కలెక్టర్ శరత్ ఆదేశాల మేరకు కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలు వెళ్లి వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కళాకారులు పటేల్ సంధ్య, గౌని శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మిర్జాపూర్(బీ) గ్రామంలో కళాకారుల కళాప్రదర్శన

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

కొండాపూర్, నవంబర్ 23 : బీఆర్ఎస్‌లో చేరికలు కొనసాగుతున్నాయి. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని హైదరాబాద్‌కు చెందిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్ అన్నారు. కొండాపూర్ మండలం తమ్మలిబాయితండాలో సుమారు 70 మంది మహిళలు, యువకులు బుధవారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని చైర్‌పర్సన్ అనితానాయక్ తెలిపారు. సేవే లక్ష్యంగా పని చేస్తున్న చింతా ప్రభాకర్‌ను గెలిపించే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడు రుక్మోద్దీన్, జడ్పీటీసీ పద్మావతీ పాండురంగం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విఠల్, మాజీ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైస్ఎంపీపీ లక్ష్మీరాంచందర్, సర్పంచ్‌లు శాంతీఅర్జున్‌నాయక్, శివలీలాజగదీశ్వర్, రాములునాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ చైర్మన్ రాజు, డైరెక్టర్ జైరాం, నేతలు మల్లాగౌడ్, నాగయ్య, దేవేందర్, ప్రేమానందం, రాజీరెడ్డి, రవీందర్, రాజు పాల్గొన్నారు.


తమ్మలిబాయితండాలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.